
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు



వార్త

## నేడు విద్యుత్ అదాలత్

**నెల్లూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని కరంటు ఆఫీసు సెంటర్లో ఉన్న విద్యుత్‌భవన్‌లో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు సోమవారం ఉదయం 11గంటల 30నిమిషాల నుండి మధ్యాహ్నం 1గంట 30నిమిషాల వరకు విద్యుత్‌భవన్‌లోని స్కాడా కార్యాలయంలో కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రెసెల్ ఫోరం వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని నెల్లూరు రూరల్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంనీజర్ ఏ జయకృష్ణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అదాలత్‌లో సిజిఆర్‌ఎఫ్ ఛైర్‌పర్సన్ వి శ్రీనివాస ఆంజేయమూర్తి, ఆర్థిక సభ్యుడు కె రామమోహన్‌రావు, సాంకేతిక సభ్యుడు ఎస్‌ఎల్ అంజనీకుమార్, స్వతంత్ర సభ్యుడు జి ఈశ్వరమ్మ, డిస్కం అధికారులు, జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి విజయన్ పాల్గొంటారని, వినియోగదారులు విద్యుత్ సమస్యలను వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## అర్ధరాత్రి బంకు దగ్ధం.. లక్ష నష్టం



**తోటపల్లిగూడూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త** అర్ధరాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో ఓ బంకు పూర్తిగా మంటలకు ఆహుతైంది. దాంతో ఓ ఒంటరి మహిళ జీవనాధారాన్ని కోల్పోయి వీధిన పడింది. అయితే ఈ అగ్ని ప్రమాదంపై బాధితురాలు అనుమానం వ్యక్తం చేస్తుండటం గమనార్హం. ఈ ఘటనపై పోలీసులకు అందిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తోటపల్లిగూడూరు మండలం ఇస్కపాలెం దళితవాడకు చెందిన ఒంటరి మహిళ వాణి బంకు పెట్టుకొని కొడుకుని పోషిస్తూ జీవనం సాగిస్తూ వస్తోంది. ఈ క్రమంలో శనివారం రాత్రి బంకు మూసి ఇంటికి వెళ్ళింది. అయితే అర్ధరాత్రి బంకుకు మంటలు అంటుకొని బంకుతో పాటు అందులో ఉన్న వస్తూ సామాగ్రి పూర్తిగా కాలిపోయింది. ఇది కేవలం స్థలం వివాదంతోనే ఉద్దేశపూర్వకంగా తన బంధువులే బంకుకు నిప్పంటించారని బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## క్రీడానైపుణ్యాలు పెంపొందించుకోవాలి



**కోవూరు డిసెంబర్ 17 ప్రభాతవార్త** సమాజంలో యువత చెడుఅలవాట్లకు లోను కాకుండా ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు.కోవూరు మండల పోతిరెడ్డిపాళెం పంచాయితీ పరిధిలోని సాలుచింతల ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైటెక్ జిం స్టూడియోను ఆదివారం రాత్రి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు యువత శారీరక వ్యాయామాన్ని పెంపొందించుకునేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్‌లను ఉపయోగించుకోవాలని అన్నారు. శారీరక దారుడ్య,ఆరోగ్యపరిరక్షణ పెంపొందించేందుకు యువత ముందుకు సాగాలన్నారు.దీనిని దృష్టిలోపెట్టుకొని ముఖ్యమంత్రి యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఆడుదాం ఆంధ్రకార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా నూతన ఏర్పాటు చేసిన జిమ్ స్టూడియోను ప్రారంభించి నిర్వాహకులు ప్రసాద్ కుటుంబసభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయసలహామండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి,ఎఎంసి ఛైర్మన్ రాధాకృష్ణారెడ్డి,మండల పరిషత్ ఉపాధ్యాక్షులు నరసింహులురెడ్డి, కోవూరు సిఐ డి వెంకటేశ్వరరావు,ఎస్ఐ రంగనాద్‌గౌడ్,డిఎల్‌డిఏ డైరక్టర్ దినేష్‌రెడ్డి, మండల సేవాదళ్ అద్యక్షులు మల్లికార్జునరావు, సచివాలయ కన్వీనర్ ప్రసాద్, తదితరులున్నారు.

## అక్రమ తవ్వకాలపై అటవీశాఖ అధికారులు దాడులు




**సైదాపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త** మండల పరిధిలోని తుమ్మలతలుపూరు రిజర్వు ఫారెస్టులోని పెరుమాళ్ళపాడు గ్రామ సమీపంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తెల్లరాయి తవ్వ కాలు నిర్వహిస్తున్న వాహనంపై నెల్లూరు అటవీ శాఖ రేంజర్ ఎస్.మాల్యాద్రి తన సిబ్బందితో కలిసి ఆదివారం ఉదయం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఒక టాటా ఇటాచి మిషన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రేంజర్ మాల్యాద్రి మాల్యాద్రి మాట్లాడుతూ తుమ్మలతలుపూరు రిజ ర్వు ఫారెస్టులో కొంత మంది వ్యక్తులు యంత్రాలతో అక్రమ తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్నారని పక్కా సమాచారం రావడంతో జిల్లా అటవీశాఖ అధికారి ఆవుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి ఒక టాటా ఇటాచి 200 మిషన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ దాడుల్లో మర్లపూడి సెక్షన్ ఆఫీసర్ అమీనయ్య, బీట్ ఆఫీసర్లు విజయ్, రవిశేఖర్, గిరిజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి రైతు మృతి



**సైదాపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త** ఇటీవల తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలకు చెరువులు నిండటంతో వరి పంటకు ఇబ్బంది లేదని మాగాణిలో ట్రాక్టర్ దుక్కి దున్నేందుకు సిద్దమై పొలంలోకి వెళ్ళగా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి ఓ రైతు విద్యుత్ తీగలు తగిలి మృతి చెందిన సంఘటన సైదాపురం మండలంలోని మొలకలపూండ్ల గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. మొలకలపూండ్ల గ్రామానికి చెందిన అడుసుమల్లి ఈశ్వరయ్యనాయుడు(62) వ్యవసాయం మీదే ఆధారపడి కుటుంబ జీవనం సాగిస్తున్నాడు. వరి సాగు చేసేందుకు తనకు సంబంధించిన మాగాణిలో దుక్కి దున్ని నారుమడులు పోసేందుకు ట్రాక్టర్‌తో సిద్ధమయ్యాడు. అయితే ఈశ్వరయ్య పొలంలో తీగలు పడి ఉన్నాయని, గత నాలుగు రోజులుగా విద్యుత్ కార్యాలయం చుట్టూ తిరిగినా లైన్‌మెన్ సెలవులో ఉన్నాడని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపారు. తుఫాన్ ప్రభావంతో తన పొలంలో 11కేవీ విద్యుత్ తీగలు తెగి కిందకు వ్రేలాడుతూ ఉండటంతో కరెంట్ సరఫరా ఉండదేమోనని ట్రాక్టర్ పక్కన పెట్టి రైతు కిందకు వాలిన విద్యుత్ తీగలను పక్కన పెట్టే క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో మృతుని కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై చల్లా వాసు, విద్యుత్ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చల్లా వాసు తెలిపారు. అధికారులకు తీగలు తొలగించమని చెప్పినా పట్టించుకోకపోవడంతో ఈశ్వరయ్యనాయుడు మృతిచెందాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## మహాయజ్ఞంలో పాల్గొన్న మేయర్ దంపతులు



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబ ర్17, ప్రభాతవార్త** రాష్ట్రీయ జాగరణ శృంఖల ముంబయి వారి ఆధ్వర్యంలో స్థానిక వి.ఆర కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించిన 51కుండీల గాయత్రీ మహా యజ్ఞంలో నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నెల్లూరు నగర ప్రజలు సుభిక్షంగా ఉండాలని గాయత్రి పరివార్ వారి ఆధ్వర్యంలో తోటలక్ష్మీభవాని నిర్వహిస్తున్న ఈ యజ్ఞంలో సుమారు రెండున్నర వేల కుటుంబాల భక్తులు మహాయజ్ఞంలో పాల్గొని గాయత్రిదేవి కరుణా కటాక్షాలను పొందారని తెలిపారు.మహాయజ్ఞం ఫలితంగా నగర ప్రజలు కష్టాలు తొలగిపోయి,అందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు.గాయత్రీదేవి ఆశీర్వాదాలతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు మరింత ప్రజా రంజక పరిపాలన అందిస్తున్నారని తెలిపారు.

## ముగిసిన అయ్యప్పల అన్నప్రసాదవితరణ



**కోవూరు డిసెంబర్ 17 ప్రభాతవార్త** నాగవారప్పమ్మ దేవస్ధానంలో గత 44 రోజు లగా జరుగుతున్న అయ్యప్పల ఉచిత అన్న ప్రసాద కార్యక్రమం ఆదివారం ముగిసింది. కోవూరుకి చెందిన హరిహ ర పుత్ర సమాజం ని రాహకులు మల్లికార్జునరెడ్డి దాతల సహ కారంతో ఈకార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగించారు.ఈ మేరకు ఆదివారం ఆలయంలో బుత్వికులు శేఖర్‌స్వామి ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అయ్యప్పల అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్వాహకులు మల్లికార్జు నరెడ్డిని అయ్యప్పలు ప్రత్యేకంగా శాలువాలు కప్పి పూలమాలలు వేసి సత్కరించారు.

# 25కోట్లతో ఫిషింగ్‌జెటి నిర్మాణానికి భూమిపూజ



**ముత్తుకూరు,డిసెంబర్17,ప్రభాతవార్త** ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీనేరవేర్చడంతోపాటు ఎన్నో దశాబ్ధాలుగా పెండింగ్‌లో ఉన్న ఒక్కొక్క సమస్యను పరిష్కరించేందుకు కృస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.ఎన్నో దశాబ్దాలుగా మత్స్యకారులు ఎదురుచూస్తున్న ముత్తుకూరు మండలం నేలటూరులో ఫిషింగ్ జెట్టి (400 పడవలు నిలచేలా బెర్త్) నిర్మాణానికిరాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదివారం భూమిపూజ చేశారు.25కోట్ల అంచనాతో నిర్మిస్తున్న జెట్టి నిర్మాణంలో సుమారు 2000మంది మత్స్యకారులు ఉపాధి లభించనుంది.తమ చిరకాల కోరికను నేరవేర్చేందుకు విచ్చేసిన మంత్రికి మత్స్యకారులు,స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఏన్నో ఏళ్ళుగా మత్స్యకారులు ఎదురుచూస్తున్న సమయం ఆసన్నమైందని ,త్వరలోనే ఫిషింగ్ జెట్టి నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రారంభిస్తామని చెప్పారు.ఇచ్చిన హామీ నెరవేరుస్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలను పరిష్కార మార్గం చూసుతున్నారన్నారు.గతంలో వేటనిషేదిత సమయంలో కూడా 4వేల రూపాయలు అందించేవారని,దానిని 10వేలకు పెంచి మత్స్యకార భరోసా పేరుతో సాయం చేసినట్లు మంత్రి చెప్పారు.ప్రమాదవశాత్తు మరణించినా,గల్లంతైన 5లక్షల పరిహారాన్ని 10లక్షలకు పెంచి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు.ముత్తుకూరులో సుమారు 50లక్షలతో ఫిష్ మార్కెట్‌ను ప్రారంభించినట్లు మంత్రి గుర్తుచేశారు.గతంలో ఎన్నడూ లేని విధంగా మత్స్యకారులకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి ఎంపీపీ గండవరం సుగుణ, సర్పంచ్ కనకయ్య,జెడి నాగేశ్వర రావు,తహశీల్దార్ బాలకృష్ణారెడ్డి,ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జిజెరావు,పిఆర్వో వేణుగోపాల్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, స్థానిక నాయకులు చిన్నపరెడ్డి,మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెడ్ల ఐక్యవేదిక సర్వసభ్య సమావేశం



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్18,ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని స్థానిక శాంతినగర్,నిర్మల సౌదలో ఆదివారం రెడ్ల ఐక్యవేదిక సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సభ్యులు అభినందిస్తూ సంస్థ ఆధ్వర్యంలో మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.అనంతరం అధ్యక్షులు నిర్మలా నరసింహారెడ్డి,జనర్ సెక్రటరీ గుండాల ప్రతాప్‌రెడ్డిలు మాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో 7వ తరగతి చదువుతున్న కామిరెడ్డి గ్రీష్మ చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయి,బీసీ హాస్టల్లో విద్యా నభ్యసిస్తుందని,రెడ్ల ఐక్యవేదిక తరుపున 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి ఈ సందర్భంగా ఆ చిన్నారి పాప రెడ్ల ఐక్యవేదిక సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ 5వేల రూపాయలు బత్తిన కుమారస్వామి రెడ్డి అందజేశారని చెప్పారు.ఇలాగే తమ వంతు విరాళాన్ని అందజేయడానికి నిర్మలా నరసింహారెడ్డి,వెందోటి ధనుంజయరెడ్డి,హైటెక్ రమణారెడ్డి,సంఘమిత్ర రవీంద్రరెడ్డి,వంటేరు రాజగోపాల్ రెడ్డి,కల్లూరి రమణారెడ్డి,సెలబ్రేషన్స్ ప్రసన్నకుమార్‌రెడ్డి ముందుకు రావడం నిజంగానే అభినందనీయం.ఈ సమావేశంలో కమిటీ సభ్యులతోపాటు పలువురు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వానికి రిటైర్‌మెంట్ టైమ్ వచ్చేసింది

-వైకాపా ప్రభుత్వంలో కీలు బోమ్మల్లా మంత్రులు
-జనసేన-తెలుగుదేశంల విజయంకోసం పాటుపడాలి
-ఆంధ్రాలో ఓటుహక్కుకోసం తెలంగాణాలో రద్దుచేసుకున్నాం
-పార్టీకి జనసైనికులు,వీరమహిళలే ఆక్సీజన్
-ఉమ్మడి అభ్యర్ధులు ఎవరైనా గెలుపుకోసం కృషి
-జనసేన రాష్ట్ర కార్యదర్శి కోణిదల నాగబాబు వెల్లడి



**నెల్లూరు,డిసెంబరు17 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి రానున న్ఎన్నికలతో రిటైర్మెం ట్ టైం దగ్గర పడిందని జనసేన పార్టీ రాష్ట్ర కా ర్యదర్శి, మోగా బ్రదర్ కొణిదల నాగబాబు పేర్కొ న్నారు. రెండురోజుల సమీక్షా సమావేశాల్లో పాల్గొ నేందుకు నెల్లూరు నగరానికి విచ్చేసి ఆయన నగ రంలోని స్థానిక కేవిఆర్ సెంటర్‌లోని రవీంద్రనాద్ ఠాగూర్ వేదికలో రెండవరోజు ఆదివారం నెల్లూరు నగరం, సూళ్లూరుపేట,కోవూరు నియోజవర్గ నాయ కులు, ముఖ్యకార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తన తమ్ముడి బాటలో నిస్వా ర్ధంగా ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తనకు ఎంపీ,ఎమ్మెలే ్య పదవులు అవసరం లేదన్నారు. తాను ఎంపీగా నెల్లూరునుండి పోటీ చేస్తునానని వస్తున్న వార్తల్లో వాస్తం లేదన్నారు. వైకాపా మంత్రులు కేవలం కీలుబొమ్మల్లా మాత్రమే వ్యహరిస్తున్నారని, పరి పాలన గురించి ఏ మాత్రం అవగాహన వారికి లేద న్నారు. ఓ మంత్రి రోడ్లు కావాలా సంక్షేమ పలాలు కావాలా అని ప్రశ్నిస్తున్నారని, మరో మంత్రి రాష్ట్రం లో యువత ఎక్కువగా చదువుకోవటం వలన ఉ ద్యోగ అవకాశాలు కల్పించలేక పోతున్నాం అంటూ మాట్లాడుతున్నారన్నారు. అలాగే నగరానికి చెందిన ఓ నాయకుడు మంత్రిగా వెలగబెట్టిన కాలంలో పోలవరం ఒకే సంవత్స రంలో పూర్తిచేస్తామని ఆర్భాటపు మాటలు మాట్లాడారని, ఇంత వరకు దాని ఊసే లేదన్నారు. మరో మంత్రి పోలవరం గురించి మాట్లాడుతు ఎప్పుడు పూరి ్త అవుతుంతో తెలియదని భాహాటంగా తెలిపారని రాష్టానికి ఇంతటి కామెడీ మంత్రులు ఉండటం ఇదే ప్రధమమన్నారు. రాష్ట్రంలోని అన్నీ రాజకీయ శక్తులను కలుపుకుని ఓ రాక్షసునిపై యుద్దానికి పూనుకున్నామన్నారు. తెలుగుదేశం-జనసేనల కలయికను ప్రజలు స్వాగతిస్తున్నారని, జగన్ లాంటి రాక్షసుల పాలలను ఎదిరించిన వారిని ఆర్ధి కంగా దెబ్బతీస్తూ, అక్రమ కేసులు బనాయిస్తూ వారిని ఇబ్బందులకు గుర్తిచే స్తు న్నారన్నారు. ఇటువంటి తప్పుడు కేసులకు తమ పార్టీ నేతలు, నాయకులు బయపడేది లేదని స్పష్టం చేశారు. పార్టీని క్షేత్రస్థాయినుండి బలోపేతం చేయ టమే లక్ష్యంగా అందరూ కలసి కట్టుగా పనిచే య్యాలని పిలుపునిచ్చారు. రెండుపార్టీ అభ్యర్థులు, సీట్ల పంపకం వంటి వాటిపై అధినేత పవన్‌కళ్యాణ్ నిర్ణయం తీసుకుంటారాన్నారు. అభ్యర్థులుఎవరైనా అందరూ కలిసి కట్టుగా విజయం కోసం కష్టపడాలని సూచించారు. ఆంధ్రాలో ఓటు హక్కు కోసం తెలంగాణాలో ఓటును రద్దుచేసుకున్నామని, అందుకే తెలంగాణా ఎన్నికల్లో తాను, తన కుటుంబం ఓటు వేయలేదన్నారు. మంగళగిరిలో ఓటుకోసం ధరఖాస్తు చేసుకోగా వైకాపా రాజకీయాలతో ఓటుహక్కు రాకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. ఇటువంటి బెదిరింపులకుతాము భయపడే ప్రశక్తే లేదన్నారు. పార్టీకి జనసేన కార్యకర్తలు, వీరమహిళలే ఆక్సి జన్ అని కోనియాడారు. రానున్న ఎన్నికల్లో అందరూ కలిసి కట్టుగా పనిచేసి విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌చెన్నారెడ్డి నగర ఇన్‌చార్జ్ వేములపాటి అజయ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గనుకుల కిషోర్, నగర నాయకులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, చిరంజీవి యువత రాష్ట్ర నాయకులు ఏటూరి రవికుమార్, కె.ష్ణారెడ్డి, పావుజెన్నిచంద్రశేఖర్‌రెడ్డి, చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు మార్కెట్ సురేష్, నాయకులు గుడి హరిరెడ్డి,ఉయ్యాల ప్రవీణ్, కాశీ, ప్రశాంత్‌గౌడ్, గుర్రం కిషోర్‌బాబు, ప్రసాద్‌యాదవ్, చిత్తూరు రాము, నాని, వంశీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి విద్యా సదస్సు





**నెల్లూరు అర్బన్,డిసెంబర్17,ప్రభాతవార్త** జాతీయ విద్యావిధానం 2020 భారతీయ సమాజానికి డిఎన్‌ఏ లాంటిదని భారత ప్రభుత్వ పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి సంజయ్‌కుమార్ పేర్కొన్నా రు.ఆదివారం నెల్లూరు నగరంలోని కస్తూర్భ కళాక్షేత్రంలో రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యాకోసం జాతీయ పాఠ్య ప్రణాళిక చట్టంపై రెండురోజుల జాతీయస్థాయి విద్యాసదస్సు నిర్వహించా రు.తొలుత రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్,జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ డైరెక్టర్ దినేష్‌ప్రసాద్ సక్లాని,విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్,జిల్లా కలెక్టర్ హరినారాయణన్ వెంటరాగా,ఈ సందర్భంగా భారత ప్రభుత్వ పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి సంజయ్‌కుమార్ సదస్సునుద్దేశించి మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం అమలులో భాగంగా పాఠశాల విద్యకోసం జాతీయ పాఠప్రణాళిక చట్టంపై జాతీయస్థాయి సదస్సు ను భాషా ప్రయోక్త రాష్ట్రాల ఏర్పాటుకు అద్యుడయినటువంటి శ్రీ పొట్టి శ్రీరాములు నడయాడిన నెల్లూరులో నిర్వహించడం సంతోషకరమన్నారు .వివిధ రకాల భాషలు,విభిన్న సంస్కృతుల కలబోత అయినటువంటి భారతదేశ సమగ్రత,ఔనత్యం ఏంతో గొప్పదన్నారు.ఇటువంటి డ్రాప్‌అవుట్‌ను అధిగమించి 2030నాటికి 100%లక్ష్యం సాధించే విధంగా అందరూ కృషి చేయాలన్నారు.అదేవిధంగా టెక్నాలజీ ఉపయోగించి విద్యార్థులకు నూతన పద్ధతుల్లో బోధన,ట్యాబ్‌ల వినియోగం,డిజిటల్ ప్లాటఫామ్ ఉపయోగించుట వంటి విప్లవాత్మక మార్పులను తీసురావడమే గాన,ఐఐయం ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం గొప్ప విషయమన్నా రు.విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే ప్రతి ఉపాధ్యాయుడు నాయకుడేన ప్రస్తుతించారు.పాఠశాలలకు హాజరుకాని పిల్లలను కనుక్కొని వారిని తిరిగి పాఠశాలలకు పంపించే యంత్రాంగం గ్రామస్థాయిలో ఉండటం గొప్ప విషయన్నా రు.దేశంలో మిగతా రాష్ట్రాల్లో 40శాతం పిల్లలు ఇప్పటికి పాఠశాలల్లో కింద కూర్చునే విద్యాభ్యాసం చేస్తున్నారన్నారు.టెక్నాలజీ సహాయంతో విద్యార్ధి విద్యా వికాసానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి తన అభినందనలన్నారు.ఈ సందర్భంగా జాతీయ విద్యాపరిశోధన శిక్షణ సంస్థ డైరెక్టర్ దినేష్ ప్రసాద్ సక్లాని మాట్లాడుతూ ప్రాంతీయ విద్యాసంస్థ కేంద్రం నెల్లూరులో ఏర్పాటు చేసిన తరుణంలో చారిత్రక విద్యాసదస్సు కు నెల్లూరు వేదిక అవ్వడం సంతోషకరమన్నారు.విద్యార్థి సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పాఠ్యపుస్తకాలు తయారు చేస్తున్నామన్నారు.రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ మాటాడుతూ రాష్ట్రంలో పాఠశాల విద్యలో తీసుకునివచ్చిన మార్పులు గుర్తించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు.13వేల కోట్ల ఖర్చుతో రాష్ట్రంలోని 45వేల పాఠశాలల తరగతి గదులను డిజిటల్ ప్లాట్ఫారంలోకి మార్చామన్నారు.నూతన బోధన పద్ధతిని ఇమిడ్చిన ట్యాబ్‌లను విద్యార్థులకు,ఉపాధ్యాయులకు అందిస్తున్నామన్నారు.డ్యూలింగ్ యాప్ ద్వారా విదేశీ భాషలు నేర్చుకునే అవకాశం ఇస్తున్నామన్నారు.రాష్ట్రంలో ఎన్నో ఇంజనీరింగ్ కాలేజీలను స్కూల్ కాంప్లెక్స్‌లతో అనుసంధానం చేసి ప్రతి విద్యార్థిని చేయిపట్టి నడిపిస్తూ,భవిష్యత్ టెక్నాలజీలను విద్యార్థి దశలోనే అందించుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.టోఫెల్ పరీక్ష ఒక సబ్జెక్ట్‌గా చేరుస్తున్నామన్నారు.వాలంటీర్ల వ్యవస్థ ద్వారా బడికి హాజరుకాని పిల్లలను గుర్తించి,తిరిగి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామ న్నారు.భారత ప్రభుత్వ పాఠశాల విద్య ముఖ్యకార్యదర్శి సంజయ్‌కుమార్‌ను దుశ్శాలుతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు.జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మ నాథ్, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్,ట్రైనీ కలెక్టర్ సంజనాసింహా,నెల్లూరు ప్రాంతీయ విద్యా కేంద్రం డైరెక్టర్ శ్రీకాంత్,రాష్ట్ర నలువలల నుండి జిల్లా విద్యాశాఖాధికారులు,ఆర్జెడీలు, డైట్ కళాశాల ప్రిన్సిపల్స్,జిల్లాలోని ఎంఈఓ లు,హెచ్‌ఎంలు,సమావేశానికి హాజరైయ్యారు.

## రాష్ట్రంలో ఆరోగ్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి

**బిట్రగుంట, డిసెంబరు 17 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజలందరికి మెరుగైన వైద్య సేవలందించేందుకు రాజస్థాన్ రాష్ట్రంలో మాదిరిగా ఆరోగ్య హక్కు చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేయాలని ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మేకల వెంకట రమణయ్య డిమాండ్ చేశారు. బోగోలులో ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం కింద కుటుంబానికి 5 లక్షల రూపాయల నుండి 25 లక్షల రూపాయల వరకు పెంచడాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల స్వాగతిస్తున్నట్లు తెలిపారు. అయితే ఇప్పటి వరకు ఆరోగ్యశ్రీ పథకం కింద ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు దాదాపుగా వెయ్యి కోట్ల రూపాయలు బకాయిలు వున్నాయని ఆ బిల్లులు చెల్లిస్తేనే ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగిస్తామని నెట్‌వర్క్ ఆసుపత్రులు నోటీలు ఇవ్వడమే కాకుండా కొన్ని ఆసుపత్రులు ఆరోగ్య సేవలను పూర్తిగా నిలిపివేశాయన్నారు. తక్షణమే ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగాలంటే ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించాలని ఆయన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కోరారు. అదే విధంగా ఆరోగ్యశ్రీ కేటాయింపుల వల్ల వైద్య, ఆరోగ్య బడ్జెట్‌కు హాని జరగకుండా బడ్జెట్‌లో ఆరోగ్యశ్రీ కోసం ప్రత్యేక కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్దానంలో కిడ్నీ పరిశోధన కేంద్రాన్ని, మూత్రపిండ వైద్య విభాగాన్ని ఏర్పాటు చేయడంతో పాటు 11 ప్రభుత్వ ఆసుపత్రులలో నెఫ్రాలజీ, న్యూరాలజీ విభాగాలను ఏర్పాటు చేసే నిర్ణయం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని హర్షం వెలిబుచ్చారు.

## సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధంగా ఉండండి



**బిట్రగుంట, డిసెంబరు 17 ప్రభాతవార్త :** రాష్ట్రంలో మరో రెండు, మూడు నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సన్నద్ధంగా వుండాలని మండల వైసిపి అధ్యక్షుడు మద్దిబోయిన వీరరఘుయాదవ్ విజ్ఞప్తి చేశారు. మండల పార్టీ కార్యాలయంలో ఆదివారం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నాయకులను,కార్యకర్తలను సన్నద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా బోగోలు, విశ్వనాథరావుపేట పంచాయతీల్లోని నాయకుల, కార్యకర్తల సమావేశాన్ని ఆయన నిర్వహించారు. గత నాలుగున్నర సంవత్సరాల కాలంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల పేరిట లబ్దిదారులకు అందించిన పథకాలు గురించి ప్రజలకు వివరించడంతో పాటు పార్టీ అభ్యర్థులైన ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించే విధంగా ఓటర్లను చైతన్యపర్చాలని కోరారు. ఈ సమావేశంలో మేజర్ పంచాయతీలకు చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో రోడ్డుకు గుంటలు పూడ్చిన టైంటూ హెల్ప్ ట్రస్ట్



**కావలి రూరల్, డిసెంబరు 17 ప్రభాతవార్త :** కావలి మున్సిపాల్టీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో 60 అడుగుల రోడ్డు గుంతలమయంగా వుండి ఎంతో ఇబ్బందికరంగా తయారైంది. వర్షాలతో ఈ రోడ్డు గుంతల్లో నీరు చేరి ప్రజల, వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా వుంది. అంతేకాకుండా దోమలకు నిలయంగా వుండంతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రాంత ప్రజలు టైంటూ హెల్ప్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు నందిపాటి రమేష్‌కు వారి బాధలు, కష్టాలు తెలియజేశారు. దీంతో టైంటూ హెల్ప్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోడ్డుకు మట్టి వేసి ప్రొక్లెయిన్‌తో చదును చేసి రోడ్డును బాగు చేశారు. ఈ సందర్భంగ కాలనీవాసులు నందిపాటి రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## పుట్టిన పరిసర ప్రాంతంలో సహాయం చేయడం అభినందనీయం



**కావలి రూరల్, డిసెంబరు 17 ప్రభాతవార్త :** అమెరికాలోని అకర్మన్ టెక్నాలజీ అధినేత కట్టా నోయల్‌రాజ్ పుట్టిన రోజు సందర్భంగా కావలి బుడమగుంట గిరిజన కాలనీలో నివసిస్తున్న నిరుపేదలకు మీ కోసం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాయపాటి దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం చికెన్ బిర్యానీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దిలీప్‌కుమార్ మాట్లాడుతూ ఖండాంతరాలు దాటి సుదూర ప్రాంతాలలో వున్నప్పటికీ తన పుట్టిన పరిసర ప్రాంతాలలోని పేదలకు సహాయం చేయాలన్న ఆశయంతో వృధా ఖర్చులు చేయకుండా కట్టా నోయల్ రాజ్ తన జన్మదినం సందర్భంగా పేదల ఆకలి తీర్చడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మీ కోసం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా చేయడానికి అవకాశం ఇచ్చిన నోయల్‌రాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకొని పుట్టిన ప్రాంతానికి సేవ చేయాలని కోరారు. పట్టణానికి దూరంగా వుండే నిరుపేదలకు మీ కోసం స్వచ్ఛంద సంస్థ ఎల్లవేళలా అండగా వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేష్, నోయల్ తనయుడు అరెన్ త్యాగరాజ్, మీ కోసం సేవా సంస్థ అధ్యక్షులు ఆవులమంద శ్రీనివాసులు, విశ్రాంత ఉద్యోగి అనుపల్లి రమణయ్య, నందిపాటి రమేష్, సోమిశెట్టి బ్రహ్మయ్య, రెహ్మాన్, నోయల్ బంధుమిత్రులు పాల్గొన్నారు.

## మైనింగ్ అధికారులు దాడులు.. ఐదు వాహనాలు సీజ్

**సైదాపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెరుమాళ్ళపాడు సమీపంలో అక్రమంగా తెల్లరాయి వెలికితీసి తరలిస్తున్న వాహనాలపై జిల్లా మైనింగ్ శాఖ అధికారి శ్రీనివాస్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రెండు లారీలను, రెండు టిప్పర్లను, ఒక జేసీబీని సీజ్ చేసి స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించామని అధికారులు తెలిపారు. ఇంకా అక్రమ మైనింగ్‌పై దాడులు జరుగుతూనే ఉన్నాయి.

## అంగన్వాడీలను రోడ్డుపాలు చేసిన జగన్



**నెల్లూరు డిసెంబర్ 17, ప్రభాతవార్త-వైద్యం:** అంగన్వాడీలను తాను అధికారంలోకి వస్తే వేతనాలను పెంచుతానని హామీ ఇచ్చి, అధికారం చేపట్టిన అనంతరం జగన్‌మోహన్‌రెడ్డి వారిని రోడ్డుపాలు చేశాడని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు పఠాన్ సాభిర్‌ఖాన్, చెముకుల కృష్ణచైతన్యలు విమర్శించారు. ఆదివారం నగరంలోని తేదెపా జిల్లా కేంద్ర కార్యాలయంలో కృష్ణచైతన్య, సాబిర్‌ఖాన్‌లు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలు జగన్ విజయానికి కృషి చేసినందుకు వారిపై లాఠీచార్జీ చేయించడం దారుణమన్నారు. గతంలో అంగన్వాడీల వేతనాలు రూ. 4,200ఉంటే టీడీపీ హయాంలో చంద్రబాబునాయుడు దానిని రూ.11వేలకు పెంచిన్నాడన్నారు. పేదదళిత గిరిజన బహుజన పిల్లలకు విద్యను అందిస్తున్న తల్లులు జీతాలు పెంచమని న్యాయంగా కోరితే, వారిపై లాఠీచార్జి చేయించడం సమంజసం కాదన్నారు. అంగన్వాడీ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, వేతనాలను రూ.2,600, వయోపరిమితి పెంచి, గ్రాట్యుటీ అమలులోకి తీసుకురావాలని టీడీపీ తరపున తాము డిమాండ్ చేస్తున్నామన్నారు.

## తుఫాన్ బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం



**బుచ్చి డిసెంబర్ 17 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాలెం నగరపాలక పంచాయితీలోని ఇస్కపాళెంలో తుఫాన్ కారణంగా పూరిల్లు పడిపోయిన వారికి ప్రకటించిన పదివేల రూపాయాలు ఆర్థిక సహాయాన్ని వైసిపినాయకులు కోడూరు మధుసూదన్‌రెడ్డి సచివాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వైసిపి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కావలి వెంకటేశ్వర్లు, చింతం చలపతి ,కల్లు కిరణ్‌కుమార్, ఎం.నరసింహులు, విఆర్‌ఒ యాదగిరి పాల్గోన్నారు.

## కల్లుగీత కార్మికుడికి 10 వేలు వితరణ

**కోవూరు డిసెంబర్ 17 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌కు చెందిన కల్లుగీత కార్మికుడు బండ్ల మల్లికార్జున్ టెంకాయ చెట్టు గీస్తు ప్రమాదవశాత్తు కిందపడి వెన్నుముక పాక్చర్ అయింది. ఈ మేరకు విషయం తెలుసుకున్నగౌడ సేవాసమితి ట్రస్టు వ్యవస్థాపకులు దివంగత గోవిందయ్య ఆశయసాదనలో భాగంగా జిల్లా అద్యక్షులు కె.రాజశేఖర్‌గౌడ్ పరిరక్షణలో జిల్లానాయకులు టి.ప్రభాకర్‌గౌడ్ గాయపడిన మల్లికార్జునకు ఆదివారం 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా గౌడసంఘం సభ్యులు వెంకటేశ్వర్లు, చిరంజీవి, కె చినగోవిందు, సొసైటీ అద్యక్షులు సుబ్బారావు, శేఖర్, శ్రీనివాసులున్నారు.

## వరలక్ష్మి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన టిడిపి నాయకురాళ్లు

**కావలి రూరల్, డిసెంబరు 17 ప్రభాతవార్త :** కావలి 18వ వార్డు వెంగళరావునగర్ జంగాల కాలనీలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో దుడ్డు వరలక్ష్మి పూరిల్లు పూర్తిగా అగ్నికి ఆహుతై ఆ కుటుంబం కట్టుబట్టలతో రోడ్డున పడింది. 18వ వార్డు టిడిపి నాయకులు శానం హరి సతీమణి శానం సువర్ణలక్ష్మి ఆ కుటుంబానికి అండగా వుండి అన్ని విధాల ఆదుకుంటున్నారు. ఆదివారం శానం సువర్ణలక్ష్మి ఆధ్వర్యంలో టిడిపి మాజీ కౌన్సిలర్ మలిశెట్టి విజయలక్ష్మి, కుందుర్తి సునీత, కావేటి సుశీలమ్మ, షేక్ హసిని, లింగం రజనిలు వరలక్ష్మి కుటుంబానికి ధైర్యం చెప్పి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వరలక్ష్మి కుటుంబానికి ఏ అవసరం వచ్చినా అండగా వుంటామని వారు హామీ ఇచ్చారు.

## నూర్జహాన్ కుటుంబానికి ఎమ్మెల్యే 2 లక్షలు ఆర్థిక సహాయం



**బుచ్చి డిసెంబర్ 17 ప్రభాతవార్త :** మిచాంగ్ తుపాన్ కారణంగా బుచ్చిరెడ్డిపాలెం నగరపాలక పంచాయితీలో 18 వవార్డులో పెద్దూలోని కోనేటిమిట్టకు చెందిన ఎస్‌కె.నూర్జహాన్‌పై చెట్టు విరిగి పడడంతో ఆప్రమాదంలో ఆమె మృతి చెందింది. ఈవిషయం తెలుసుకున్న కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మృతి చెందిన నూర్జహాన్‌కు ఇద్దరు ఆడపిల్లలు ఉండడంతో వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆ కుటుంబానికి ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా 2 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, బుచ్చి పంచాయితీ నగరపాలక చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, 18వవార్డు కౌన్సిలర్ మోర్చ జయంతి, మోర్ల భరత్ 15వవార్డు కౌన్సిలర్ కంటా అనంతమ్మ, పాల్గోన్నారు.

## గడ్డివాములకు నిప్పటించిన గుర్తుతెలియని వ్యక్తులు



**విడవలూరు,డిసెంబర్17,ప్రభాతవార్త :** పాడి పశువుల గడ్డి వాములు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించిన సంఘటన విడవలూరు గ్రంథాలయం వీధిలో చోటుచేసుకుంది. బాధితులు కొట్టే కిష్ణయ్య వివరాల మేరకు అర్థరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు సుమారు 50ఎకరాల మూడు గడ్డివాములను దగ్ధం చేసినట్లు తెలియజేశారు. పాడి పశువుల మేత కొరకు వాటివల్ల జీవనోపాధి పొందే తమకు జీవనోపాధి పోయిందని, దాదాపు 3లక్షలు నష్టపోయామని తమకు దిక్కు ఎవరని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్లో గడ్డివాములకు నిప్పటించిన వ్యకులను వెలికితీసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదివారం ఫిర్యాదు చేశారు.

## కాపుల సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తా పసుపులేటి సతీమణి సుగుణమ్మ



**కావలి, డిసెంబరు 17 ప్రభాతవార్త :** కాపుల సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తామని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ పారిశ్రామికవేత్త పసుపులేటి సుధాకర్ సతీమణి సుగుణమ్మ తెలిపారు. కావలి పట్టణ పెద్దచెరువు సమీపంలోని కళ్యాణమండపంలో ఆదివారం కాపుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో పసుపులేటి సుగుణమ్మ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. తన పుట్టినిల్లు అయిన కాపుల కోసం అన్ని విధాల అండగా నిలబడతామన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా సంప్రదించాలన్నారు. ఆదుకుంటామన్నారు. సుగుణమ్మను కాపు సంఘం నేతలు ఘనంగా సత్కరించారు. కాపుల సంక్షేమానికి సహకరించేందుకు ముందుకు వచ్చిన సుగుణమ్మకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు, మాజీ మండలాధ్యక్షుడు దామిశెట్టి పూర్ణయ్య, కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతాల వెంకట్రావు, అళహరి కొండయ్య, కెన్ కుమార్, తోట వెంకటేశ్వర్లు, సాదు శ్రీధర్, బాబురావు, తోకల వెంకటేశ్వర్లు, దేవరకొండ శ్రీను, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఒగిరాల సుధాకర్, ఒగిరాల రాంబాబు, పొబ్బా సాయివిఠల్, సమ్మన వెంకట సుబ్బయ్య, నిమ్మలపల్లి శీనయ్య, బండారు మహేష్‌నాయుడు, కాపు పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## డాక్టర్ బెజవాడ సేవా బాటలో పయనిస్తాం



**కావలి, డిసెంబరు 17 ప్రభాతవార్త :** తన తండ్రి డాక్టర్ బెజవాడ రవికుమార్‌ను ఆదర్శంగా తీసుకొని ఆయన సేవా బాటలో పయనిస్తామని కుమార్తె డాక్టర్ కొత్త అమూల్య రవికుమార్ తెలిపారు. కావలి పట్టణ సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సంస్థ సంరక్షణలో వున్న ఇద్దరు చిన్నారులు సమియా, సఫియాల పుట్టిన రోజును ఆదివారం ఘనంగా నిర్వహించారు. నిత్యావసర వస్తువులు, బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నేడు పుట్టిన రోజు జరుపుకుంటున్న చిన్నారులను తన అన్నయ్య, వదినలైన డాక్టర్ బెజవాడ వినీల్, డాక్టర్ బెజవాడ విశాలాక్షిలు దత్తత తీసుకొని చదివిస్తున్నారన్నారు. వారు అమెరికాలో వుండి రాలేకపోవడంతో తాను వచ్చి చిన్నారుల పుట్టిన రోజు వేడుకలను నిర్వహించి శుభాకాంక్షలు తెలిపానన్నారు. అలాగే తాము కూడా మంజుల, మధుబాబు అనే ఇద్దరు పిల్లలను ఈ సంస్థ ద్వారా దత్తత తీసుకొని చదివిస్తూ సంరక్షిస్తున్నామన్నారు. ఇటువంటి పేద పిల్లల్ని ఆదరించి చదివించడం ఎంతో సంతోషంగా వుందన్నారు. తమ తండ్రి డాక్టర్ బెజవాడ రవికుమార్ సేవలను ఆదర్శంగా తీసుకొని మా అన్నయ్య, నేను అదే బాటలో నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బెజవాడ రవికుమార్, ప్రధానోపాధ్యాయులు నేలటూరు శివప్రసాద్‌రెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, సంస్థ సంరక్షణలో వున్న పిల్లలు, వారి సంరక్షకులు పాల్గొన్నారు.

## ప్రీ క్రిస్మస్ వేడుకలకు ప్రతి ఒక్కరినీ ఆహ్వానించిన మేకపాటి

**ఉదయగిరి, డిసెంబర్17, ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని క్రిస్టియన్‌పేటలోని క్రైస్తవసోదరులతో నియోజకవర్గ ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఆయన కుమారుడు, యువనేత మేకపాటి అభినవ్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో క్రైస్తవ సోదరులందరూ సంతోషంగా క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకుంటారు. ఉదయగిరి నియోజకవర్గంలోని క్రైస్తవ సోదరులందరి కోసం సెమీ క్రిస్మస్ వేడుకలు జరపాలని వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ తరుపున ఆలోచన చేసి మత పెద్దలను, పాస్టర్లను సంప్రదించగా వారు చాలా సంతోషపడ్డారని తెలిపారు. నియోజకవర్గానికి సెంటర్ పాయింట్‌గా ఉంటుందని ఈ వేడుకలనువింజమూరులోని ఎస్‌వి ఫంక్షన్ హాల్లో నిర్వహించడానికి నిర్ణయించి మండలకేంద్రమైన ఉదయగిరిలోని చర్చి సంఘ పెద్దలందరి మధ్య సమావేశం నిర్వహించారని తెలిపారు. ఉదయగిరి ప్రాంతం నుండే కాకుండా నియోజకవర్గం నలుమూలల నుండి సంఘస్తులు, సంఘ కాపరులు, క్రైస్తవ సోదరులందరూ ఎస్‌వి ఫంక్షన్ హాల్లో జరిగే ప్రీ క్రిస్మస్ వేడుకలకు హాజరవ్వాలని, ఉదయగిరి నుండి ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు మేకపాటి అభినవ్‌రెడ్డితో పాటు సంఘపెద్దలు, పాస్టర్లు, ఎస్సై కర్ణాటి ఇంధ్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉదయగిరిలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

**ఉదయగిరి, డిసెంబర్17, ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో జనసేన పార్టీ కార్యాలయాన్ని డిసెంబర్ 18 సోమవారం నాడు ప్రారంభిచనున్నట్లు ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త జోగినేని కాశీరావు ఆదివారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రభాతవార్తతో మాట్లాడుతూ గత 5సంవత్సరాల నుండి రాజకీయాలపై మక్కువతో ఉన్నానని, ప్రజలకు ఒక మంచి రాజకీయ పార్టీ అవసరమైన నేపథ్యంలో ప్రజలకు ప్రత్యామ్నాయంగా ఉన్నటువంటి జనసేనపార్టీలో చేరిన ట్లు చెప్పారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరిలో పుట్టి పెరిగిన ఉదయగిరిలో ఇక్కడ పరిస్థితు లమీద, రాజకీయాలమీద పూర్తి అవగాహన ఉందని తెలిపారు. ముందుముందు రోజుల్లో జనసేనా పార్టీ తరుపున ప్రజలకు మంచి పనులు నిర్వహించడానికి ఉదయగిరిలో పార్టీ కార్యాలయాన్ని ప్రారం భిస్తున్నట్లు తెలిపారు. ఈ పార్టీ కార్యాలయం ప్రారంభించినతర్వాత పార్టీ కార్యకర్తలకు, అభిమాను లకు, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలపై గళమెత్తుతామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జనసేన జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి, మనుక్రాంత్‌రెడ్డి, ముఖ్య అతిధులుగా పాల్గొంటారని తెలిపారు. సోమవారంనాడు మధ్యాహ్నం 3:30నిమిషాలకు జరగబోయే ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో తరలి రావాలని ఆయన కోరారు.

## ఆదరణ కేంద్రంలో దుప్పట్లు పంపిణీ



**బిట్రగుంట, డిసెంబరు 17 ప్రభాతవార్త :** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆదరణ కేంద్రంలో ఆదివారం అనాథలకు దుప్పట్లు, భోజన పంపిణీ కార్యక్రమం జరిగింది. దగదర్తి మండలం ఉలవపాళ్ళ గ్రామానికి చెందిన కొండపల్లి సుబ్బారావు వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదరణ కేంద్రం డైరెక్టర్లు సింహాద్రిరావు దంపతులతో పాటు కొండపల్లి సుబ్బారావు కుటుంబ సభ్యులు శ్రావణి, చెంచురామయ్య, హజరత్‌బాబు, చైతన్య, తరుణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిఎలో యూనివర్శిటీ టాపర్‌గా నిలిచిన పులగం స్ఫూర్తినాయుడు



**కావలి, డిసెంబరు 17 ప్రభాతవార్త** ఎంబిఎ పరీక్షలలో కావలి పట్టణానికి చెందిన పులగం స్ఫూర్తి నాయుడు యునైటెడ్ కింగ్డమ్(యుకె)లోని యూనివర్శిటీ ఆఫ్ లీడ్స్ లో టాపర్‌గా నిలిచి విదేశాలలో కూడా తన సత్తా చాటిచెప్పింది. పులగం ప్రసాద్‌రావు(బిపిఎస్ ప్రసాద్), శ్రీవాణిల కుమార్తె పులగం స్ఫూర్తినా యుడు. స్ఫూర్తినాయుడు చిన్నతనం నుండే చదువులలో దిట్ట. పాఠశాల స్థాయి నుండి తన ప్రతిభను చాటిచెప్పింది. ఇంటర్‌లో కూడా మంచి ప్రతిభ కనపరిచింది. బిడిఎస్‌లో మంచి మార్కులతో ఉత్తీర్ణురాలైంది. అనంతరం యునైటెడ్ కింగ్డమ్‌లోని యూనివర్శిటీ ఆఫ్ లీడ్స్ లో ఎంబిఎలో సీటు సంపాదించింది. ఇటీవల విడుదలైన ఎంబిఎ పరీక్షా ఫలితాలలో యూనివర్శిటీ ఆఫ్ లీడ్స్ లో టాపర్‌గా నిలిచింది. ఇటీవల యూనివర్శిటీలో జరిగిన కార్యక్రమంలో డీన్ నుండి పులగం స్ఫూర్తినాయుడు షీల్డ్, సర్టిఫికేట్ అందుకున్నారు. యూనివర్శిటీలోని ప్రొఫెసర్లు, అధికారులు స్ఫూర్తి నాయుడుని అభినందించారు. ఈ సందర్భంగా స్ఫూర్తినాయుడుని పలువురు ప్రముఖులు, స్నేహితులు, బంధువులు అభినందనలతో ముంచెత్తారు. యూనివర్శిటీ ఆఫ్ లీడ్‌లో టాపర్‌గా నిలిచి కావలి పట్టణానికి మంచి పేరు తెచ్చిందని కొనియాడారు.

## పొంగూరుని కలిసిన ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ జానీ



**నెల్లూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త- వైద్యం** తెలుగుదేశం పార్టీ మంత్రి పొంగూరు నారాయణను ప్రముఖ సినీ డ్యాన్స్ మాస్టర్ జానీ ఆదివారం నెల్లూరులోని నారాయణ మెడికల్ కళాశాలలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సంద్భంగా నారాయణకు డ్యాన్స్ మాస్టర్ జానీ పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు. అనంతరం జిల్లాలోని రాజకీయాలు, పలు విషయాలపై వారు మాట్లాడుకున్నారు. డ్యాన్స్ మాస్టర్‌గా మరింత ప్రతిభ చూపి ఉన్నత స్థితికి రావాలంటూ జానీకి నారాయణ సూచించారు. వారి వెంట జనసేన నేత గునుకుల కిషోర్ ఉన్నారు.

## టీడీపీ లక్ష్యాన్ని ప్రజలకు వివరించండి



**నెల్లూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త- వైద్యం** వైసీపీ వైఫల్యాలను వివరిస్తూ.. టీడీపీ ధ్యేయాన్ని ప్రజలకు తెలియజేయాలని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్లా పేర్కొన్నారు. ఆదివారం నారాయణ మెడికల్ కళాశాలలో నారాయణ, అబ్దుల్ అజీజ్‌లు డివిజన్ స్థాయి టీడీపీ నేతలకు దిశానిర్ధేశం చేశారు. నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజీలోని మాజీ మంత్రి పొంగూరు నారాయణ క్యాంపు కార్యాలయంలో 44,45,46,48 డివిజన్ స్థాయి టీడీపీ నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరైన తెలుగుదేశం పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త ఓ వీరసైనికుడి లాంటివారని చెప్పారు. అలనాడు బ్రిటీష్ పరిపాలన నుంచి భారతదేశానికి విముక్తి కలిగించినట్లు, నేడు నియంతృత్వ పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వపాలన నుంచి ప్రజలకు స్వేచ్ఛ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ క్రమంలో వైసీపీ వైఫల్యాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రజాధరణతో రానున్న 2024లో జరగనున్న ఎన్నికల్లో టీడీపీ విజయదుందుభి మోగించబోతుందన్నారు. అప్పుడు ప్రజలందరికి చంద్రబాబునాయుడు నాయకత్వంలో సుపరిపాలన రాబోతుందని అన్నారు. ఈ మేరకు నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ లక్ష్యాన్ని వివరించారు. క్షేత్ర స్థాయిలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీపై విస్తృత స్థాయి ప్రచారం చేయాలని సూచించారు. అనంతరం టీడీపీ పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాటాడుతూ నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం, ఓటర్ల వెర్ఫికేషన్ ఎలా చేయాలనే విషయమై టీడీపీ శ్రేణులకు దిశానిర్ధేశం చేశారు. పలు కీలక అంశాలపై టీడీపీ నాయకులతో అబ్దుల్ అజీజ్ చర్చించారు. ఏదేమైనా టీడీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, డివిజన్ ఇన్‌ఛార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## నాగవరపమ్మ గుడిలో ధన్వంతరి హోమం



**బిట్రగుంట, డిసెంబరు 17 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని కొత్తూరు గ్రామంలో వేంచేసి యున్న నాగవరపమ్మ గుడిలో ఆదివారం ధనుర్మాస ప్రారంభాన్ని పురస్కరించుకొని అందరికి ఆయురారోగ్య, ఐశ్వర్యాలు సిద్ధించాలనే ఉద్దేశంతో ధన్వంతరి హోమాన్ని నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని వేదమంత్రోచ్చారణలతో నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వనాధరావుపేట, బోగోలు, తాళ్ళూరు, నాగులవరం గ్రామాల నుండి అశేషంగా ప్రజలు హాజరయ్యారు.

## సీతారామపురం ఎస్ఐగా అనూషా



**సీతారామపురం డిసెంబర్ 17 ప్రభాతవార్త** సీతారామపురం మండలం పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా పత్తిపాటి అనూషా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె కండలేరు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తు బదలీపై సీతారామపురం పోలీస్‌స్టేషన్‌కి వచ్చారు. స్టేషన్ సిబ్బంది ఆమె స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లా డుతు మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జోదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు.

## పంచాయతీ ఇఓగా బాధ్యతల స్వీకరణ



**వింజమూరు, డిసెంబర్17, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ కార్యదర్శిగా బంకా శ్రీనివాసులురెడ్డి ఇఒగా బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటివరకు ఇఒగా బాధ్యతలు నిర్వహించిన బంగారు శ్రీనివాసులు ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలిసిందే. కాగా పంచాయతీ పాలన కుంటుపడకుండా అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోకుండా సర్పంచ్ సృజన డిపిఒ దృష్టికి తీసుకెళ్ళగా స్పందించిన ఆయన కార్యదర్శిని నియమించారని సృజన తెలిపారు. ఈసందర్భంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులురెడ్డిని కార్యాలయ సిబ్బంది సన్మానించారు.

## శాంతియుతంగా ర్యాలీ చేస్తే లాఠీఛార్జి చేస్తారా



**నెల్లూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త-వైద్యం** అంగన్‌వాడీలు తమ సమస్యలను పరిష్కరించాలని, శాంతియు తంగా నిరసనలు, ర్యాలీలు చేస్తుంటే వారిపై పోలీసులు లాఠీ ఛార్జీ చేయడం దారుణమని నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. ఆదివారం నారాయణ మెడికల్ కాలేజీలో అబ్దుల్ అజీజ్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలు రోడ్లు మీదకు వచ్చి పోరాటాలు చేస్తుంటే పట్టించుకునే నాధుడే కరువయ్యారని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు తమ బాధలు వ్యక్తపరిచే స్వేచ్ఛ కూడా లేకపోవడం కూడా శోచనీయమని అన్నారు. అందరికి అన్న, మామ, మహిళల పక్షపాతి అని చెప్పుకునే జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీలతో చర్చించి వారికి మార్గం చూపలేకపోవడం దారుణమని అన్నారు. టీడీపీ హయాంలో 4200 ఉన్న అంగన్‌వాడీ వర్కర్‌ల జీతాలు రూ.10500 చేసిన ఘనత చంద్రబాబుది అని, అప్పటికి బడ్జెట్ పెరిగినా జగన్‌మోహన్‌రెడ్డి కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పెంచారన్నారు. పంచభూతాలను దోచుకునే వైసీపీ నాయకులు ఎలాగైనా బతుకుతారని, కార్మికులు కేవలం జీతాలతోనే బతలకాలని వారిని ఆదుకోవాలని అబ్దుల్ హితవు పలికారు. ఇతర రాష్ట్రాలతో పోలీస్తే ఆంధ్ర రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని, ఆంధ్రలో ఉన్నందుకు ప్రజలు ఏమైనా పెనాల్టీ కట్టాలా అని ప్రశ్నించారు. అంగన్‌వాడీల డిమాండ్‌లను తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు ఎల్లవేళలా టీడీపీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

## కోణిదల నాగబాబును సత్కరించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు, డిసెంబరు17 ప్రభాతవార్త-విద్య** రెండురోజుల సమీక్షా సమావేశాల్లో పాల్గొనేందుకు నెల్లూరు నగరానికి విచ్చేసి జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మోగా బ్రధర్ కోణిదల నాగబాబును ఆదివారం రవీంద్ర నాద్ ఠాగూర్ వేదికలో నెలూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి మర్యాధపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగబాబును కోటంరెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని భహూకరించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన కలయికలో ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు తమ వంతు కృషిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నగర ఇన్‌చార్జ్ వేములపాటిఅజయ్, జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్, చిరంజీవి యువత నాయకులు పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి, ఏటూరి రవికుమార్, కె.కృష్ణారెడ్డి, మార్కెట్‌సురేష్, ప్రసాద్‌యాదవ్, గుర్రంకిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి మహాయజ్ఞంలో పాల్గొన్న మాజీ మంత్రి నారాయణ



**నెల్లూరు, డిసెంబరు17 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక విఆర్‌సి మైదానంలో ఆదివారం నిర్వహించిన శ్రీ గాయత్రి మహాయజ్ఞంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, మాజీమంత్రి పొంగూరు నారాయణ పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అమ్మవారి దయవల్ల రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయదుందుబి మోగించనుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అలాగేరాష్ట్రంలోని ప్రజలు అందరూ సుబిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన రోడ్లు వేశాం



**నెల్లూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త-వైద్యం** తెలుగు దేశం పార్టీ హయాంలోనే ఈ ఐదో డివిజన్‌లో పెద్దపెద్ద కంపెనీలతో కలిసి నాణ్యమైన రోడ్లు వేయించామని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని 5వ డివిజన్‌లో పాత చెక్‌పోస్టు ఎంట్రన్స్ నుంచి బోడిగా డితోట తదితర ప్రాంతాల్లో బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ విచ్చేశారు. అనంతరం డివిజన్‌లోని ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కరపత్రాలు పంపిణీ చేస్తూ చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వివరించారు. అదే విధంగా వైసీపీ అరాచకాలు, వైఫల్యాలను తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. 5వ డివిజన్‌లో బోడిగాడితోట, పాత చెక్‌పోస్టు ఎంట్రన్స్ తదితర ప్రాంతాల్లో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేసి అభివృద్ధి చేసింది టీడీపీ ప్రభుత్వమేనన్నారు. ఈ డివిజన్‌లో కూడా ఏ ఇంటికెళ్లినా.. 2024లో సార్.. ఈసారి మీకే ఓటేస్తామనడం చాలా సంతోషంగా ఉందని, వారందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ప్రతి నిరుపేదకి సొంత ఇళ్లు ఉండాలన్న ఉద్దేశంతోనే 43 వేల ఇళ్ల నిర్మాణాలను చేయడం జరిగిందన్నారు. అయితే ఈ ప్రభుత్వ ఆ ఇళ్లను పేదలకి ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం టిడ్కో గృహాలను అందజేసి ప్రతి పేదవాడు సొంతింటి కలను నెరవేర్చాలన్నారు. మిచౌంగ్ తుఫాన్‌లో 5వ డివిజన్‌లోని నిరుపేదలకు అండగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిలిచారన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో వచ్చిన పెద్ద పెద్ద తుఫాన్‌లను సైతం చంద్రబాబునాయుడు ఎదుర్కొని, వరద బాధితులందరికి అండగా నిలిచారని, పరిపాలన అంటే ఆ విధంగా ఉండాలన్నారు. 2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజానాయుడు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, నగర అధ్యక్షులు మామిడాల మధు, 5వ డివిజన్ ఇన్‌చార్జి కూలి గంగాధర్, అధ్యక్షులు దాసరి ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ బాలిరెడ్డి, యూనిట్ ఇన్‌చార్జి హబీబ్, బూత్ కన్వీనర్ ప్రసన్న రాజు, ప్రవళిక, కళావతి, మైనార్టీ నాయకులు షాంషీర్, రసూల్, టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు రావాలంటే చంద్రబాబు సీఎం కావాలి



**నెల్లూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త- వైద్యం** రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కావాలంటే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 35,36 డివిజన్లకు చెందిన చాంద్‌భాషా, శివ మరియు వారి మిత్రబృందం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. లక్షలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రావాలంటే మళ్ళీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండు అంటే రెండు నెలల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కూటమి అధికారంలోకి వస్తుందని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే కార్యకర్తలు, నాయకుల గౌరవం కాపాడేవిధంగా పనిచేస్తానని శ్రీధర్‌రెడ్డి వివరించారు. పై కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వడ్లమూడి రమేష్ చౌదరి, టీడీపీ నాయకులు షంషుద్దీన్, షేక్ రసూల్, సతీష్, బాదుల్లా, భాస్కర్, గజరా నరేష్, గిరి, సురేష్, మల్లిఖార్జున, గోపాల్, నాని, సురేంద్ర, కిషోర్, సుల్తాన్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రప్రభుత్వ పధకాలపై మరింత అవగాహన



**కోవూరు డిసెంబర్ 17 ప్రభాతవార్త** కేంద్రప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న వివిధ పథకాలపై మరింత అవగాహన కల్పించేందుకే వికసిత భారత్ సంకల్పయాత్రను నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఒ శ్రీహరి తెలిపారు. కోవూరు మండలం మోడే గుంట చెర్లోపాళెం గ్రామాలలో ఆదివారం వికసిత సంకల్పభారత్ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో ఈ సంకల్పయాత్ర నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వికసిత్‌భారత్ ఇంచార్జి బిజెవైఎం నాయకులు ఎం.రాధాకృష్ణ మాట్లాడుతు కేంద్రప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలపై ప్రజలకు అసలు తెలియదని ఈ సంకల్పయాత్ర ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలను వారిలో చైతన్యం కలిగించుందుకే ఈ యాత్రలో వీడియో డిస్ప్లేద్వారా వాహనంలో ప్రజలకు వివరించడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో కోవూరు నియోజకవర్గం బిజెపి ఇన్‌చార్జి రాఘవేంద్ర, మండల పార్టీ అద్యక్షులు రఘురామయ్య, పలు సూచనలు చేశారు. మండలస్ధాయి అధికారులు, ఎంఒ ఇందిరావతి, ఎపిఎం వెంకటస్వామి, ఆర్‌డబ్ల్యూస్ ఎఇ జగదీష్, పంచాయితీరాజ్ ఏఇ పరమేశ్వరలింగం, సచివాలయ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులున్నారు.

## రాష్ట్రాభివృద్ధి జరగాలంటే మళ్లీ జగనన్నే సియం కావాలి



**కావలి, డిసెంబరు 17 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే మళ్లీ జగనన్నే సియం కావాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 13వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి భారీ స్వాగత సత్కారాలు నిర్వహించారు. మేళతాళాలతో, బాణాసంచా శబ్దాల మధ్య స్వాగతం పలికారు. దుశ్శాలువాలతో, పూలమాలలతో ఎమ్మెల్యేని ముంచెత్తారు. అనంతరం వైసిపి నేతలతో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసిపి జెండాను ఆవిష్కరించారు. సిసి రోడ్డుకు శంఖుస్థాపన చేశారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఈతముక్కల బాలమురళీరెడ్డి ఆధ్వర్యంలో పలువురు వైసిపిలో చేరారు. వారికి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రియల్టర్, గుప్తదానాల దాత జనిగర్ల మహేంద్ర యాదవ్, కొండబిట్రగుంట పాలక కమిటీ చైర్మన్, బృందావనం హౌసింగ్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరాంమాల్యాద్రి, ఈతముక్కల బాలమురళీరెడ్డి, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, ప్రముఖ రియల్టర్ వేముల చెన్నకేశవులనాయుడు, పందిటి కామరాజు, కనమర్లపూడి వెంకట నారాయణ, పొనెగోటి అనూరాధ, గంధం ప్రసన్నాంజనేయులు, కనపర్తి రాజశేఖర్, కుందుర్తి శ్రీనివాసులు, కుందుర్తి కామయ్య, మండలి కృష్ణారావు, తిరివీధి ప్రసాద్, షేక్ చెన్నయ్య, నాయబ్ రసూల్, నాగాచారి, కాటా శ్రీనివాసులురెడ్డి, చెన్ను ప్రసాద్‌రెడ్డి, రాయపాటి దిలీప్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అసోసియేట్ ప్రెసిడెంట్ రోశయ్యని సత్కరించిన పెన్షనర్స్ అసోసియేషన్



**కావలి రూరల్, డిసెంబరు 17 ప్రభాతవార్త** జాతీయ పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా ఆదివారం కావలి ఫైర్‌స్టేషన్ రోడ్డులోని పెన్షనర్స్ భవనంలో జరిగిన కార్యక్రమంలో గతంలో పెన్షనర్స్ అసోసియేషన్‌లో అసోసియేట్ ప్రెసిడెంట్‌గా క్రియాశీలంగా పదవీ బాధ్యతలు నిర్వహించిన వి.రోశయ్య 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కావలి పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. గతంలో రోశయ్య విశ్రాంత ఉద్యోగులకు చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కావలి తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల రమణయ్య, మాజీ ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, మాజీ ప్రధాన కార్యదర్శి మొగల్ సిరాజ్‌బేగ్, యం.వి.ప్రసాదరావు, అశోక్, శ్యామ్, ప్రసాద్, పలువురు పెన్షనర్స్ పాల్గొన్నారు.

## యునైటెడ్ ప్రీ క్రిస్మస్ వేడుకలు నేడు



**వింజమూరు ,డిసెంబర్17, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని క్రైస్తవసోదరులకు అత్యంత ప్రీతికరమైన ప్రీ క్రిస్మస్ వేడుకలను వింజమూరులోని ఎస్‌వి కన్వెన్షన్ హాల్లో సోమవారం నిర్వ హిస్తారని ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులు డాక్టర్ కలివెల ఎలీషాకుమార్, ఎస్సీ, ఎస్టీ, బిసి సేవా సమితి సభ్యులు కాకి శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం వింజమూరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ క్రైస్తవ సోదరులను దృష్టిలోఉంచుకొని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఆయన తనయుడు అభినయరెడ్డి ల సహకారంతో యునైటెడ్ ప్రీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. నియోజకవర్గంలోని 8మండలాల పాస్టర్లు, ఫాదర్లు, క్రైస్తవ పెద్దలు , విశ్వాసులు , క్రైస్తవ సోదర సోదరీమణులు విచ్చేయాలని కోరారు. గతంలో జిల్లా కేంద్రాల్లో మాత్రమే ప్రీ క్రిస్మస్ వేడుకలు జరిపేవారని, నేడు నియోజకవర్గ స్థాయిలో క్రైస్తవ సోదరులతో కలసి ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు ముందస్తుగా జరుపుకుంటున్నారన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బి.ప్రకాశంహాజరవుతారన్నారు. అశోక్‌కుమార్, శీనయ్య, యాం టోని తదితరులు పాల్గొన్నారు.